క్లుప్తంగా

బీజేపీ పతనమే లక్ష్యం



గార్ల: కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను కట్టబెడుతున్న బీజేపీ పతనమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని జాతీయ స్త్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్‌బేగం అన్నారు. శనివారం గార్లలో కృష్ణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముస్లిం, మైనార్టీల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న బీజేపీకి రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదన్నారు. సమావేశంలో ఎంపీటీసీ వెంకట్‌లాల్, నాయకులు జవహర్‌లాల్, జెన్నయ్య, హకీం, కమల, వినోద, రాము, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పెంచాలి

నెహ్రూసెంటర్: పేదలు ప్రభుత్వ భూమిలో ఇళ్లు నిర్మించుకున్న వారికి 58, 59 జీఓ ద్వారా క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న శనివారం అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలు గుడిసేలు వేసుకుని ఏళ్ల తరబడి నివసిస్తున్నారని ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమబద్ధీకరించి పట్టాలు అందజేయాలన్నారు. ఇప్పటికే మీ సేవ కేంద్రాల వద్ద దరఖాస్తులు చేసుకునేందుకు ప్రజలు వేచి ఉన్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని గడువును పెంచాలని ఆయన కోరారు.

ఆటపాటలతో విద్యనందించాలి



గూడూరు: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆట పాటలతో విద్యనందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సీడీపీఓ నీలోఫర్ అజ్మీ అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌తోపాటు పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, ఆయాలు, పిల్లలు, గర్భిణిలు, బాలింతలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో జాగ్రత్తలు పాటించాలి




తొర్రూరు: ఉపాధిహామీ పనులు చేసే స్థానికులు జాగ్రత్తలు పాటించాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. ఉపాధి హామీ పనులు చేస్తూ గాయపడిన సోమారం వాసి మునిగేటి భూలక్ష్మీ కుటుంబీకులకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.22వేల చెక్కును శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సింగారపు కుమార్, ఎంపీఓ గౌస్, కో ఆప్షన్ సభ్యుడు అంకూస్, టీఏలు పాల్గొన్నారు.

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూరు రూరల్: కోర్టుల ద్వారా అందిస్తున్న న్యాయ సేవలను రైతులు, అన్నివర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి తిరుపతి కోరారు. శనివారం మండలంలోని మాటేడు గ్రామంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జడ్జి తిరుపతి పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులు, అన్నివర్గాల ప్రజలు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. చిన్న, చిన్న సమస్యలపై కోర్టుల చుట్టూ తిరగొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్, ఏజీపీ ప్రవీన్‌రాజ్, సర్పంచ్ వల్లపు శోభ, ఎంపీటీసీ దీకొండ కవిత, ఇతరశాఖల అధికారులు సుధాకర్, శోభన్‌బాబు, సతీష్, లింగారెడ్డి, కుమార్‌యాదవ్, న్యాయవాదులు, గ్రామ పెద్దలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆకాశంలో అద్భుత లింగం



కొత్తగూడ: ఆకాశంలో శనివారం సాయంత్రం అద్భుతం ఆవిష్కృతమైంది. సూర్యాస్తమ సమయంలో మేఘాల మధ్య సూర్యుడు ఆత్మలింగం ఆకారంలో కనిపించి కనువిందు చేశాడు. ఆకారాన్ని చూసి స్థానికులు శివాష్టకం చదువుతు జలాభిషేకం చేశారు.

ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం..

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

నెల్లికుదురు: వరణుడు సహకరించడంలేదని రైతులు అధైర్య పడొద్దని రైతులు పండించిన ప్రతి గింజను కేసీఆర్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హామీ ఇచ్చారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో శనివారం సవార్ లచ్చమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామంలో చేపడుతున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, ముందుగా స్లాబ్ నిర్మాణం చేపట్టిన లబ్ధిదారుడు చింతకుంట్ల యాకయ్యకు రూ.5వేల నగదును అందించారు. గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాడు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కాసం లక్ష్మీచంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, ఉపసర్పంచ్ యాకాంతం గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: రైతుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ అన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న మండలంలోని ఎల్లంపేట స్వాతిముత్యం, వీరారం ఆదర్శ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరిపెడ ఎంపీపీ సర్పంచులు తాళ్లపల్లి శ్రీనివాస్, గుగులోతు భరత్‌కుమార్‌లతో కలిపి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మరిపెడ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, అజ్మీర పద్మహరినాయక్, ఎంపీటీసీలు అజ్మీర జిక్కినారాయణ, రఘురాములు, ఎంపీసీఎం రాములు, ఏఈఓ శ్వేత, కాలునాయక్, మునేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



నెల్లికుదురు: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

దోర్నకల్: పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. గొల్లచర్లలో డోర్నకల్ పీఏసీఎస్ అధ్యక్షుడు చేరెడ్డి బిక్షం రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ, సర్పంచ్ సమ్మిరెడ్డి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా చిలుకోడులో ఎంపీపీ బాలునాయక్, మన్నెగూడెంలో జెడ్పీటీసీ సభ్యురాలు కమలారామనాథం ప్రారంభించారు.



మరిపెడ రూరల్: వీరారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చిన్నగూడూరు: రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జయ్యారం, ఉగ్గంపల్లి, గుండంరాజుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ఆర్ఐ వెంకన్న, ఇన్‌చార్జ్ ఏఈఓ మనోహర్, ఏపీఎం పాపయ్య, సర్పంచ్‌లు రాధ, సలీమా, పూలమ్మ, ఎంపీటీసీ ఉదయమ్మ, నాయకులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు

● ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ: విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు మరిపెడ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుగులోతు అరుణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. అధికారులు ప్రభుత్వం చేస్తున్న పనుల గురించి ప్రజలకు వివరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం యాదవులకు సబ్సిడీపై గొర్రెలు పంపిణీ చేస్తే వాటి గురించి వివరించేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడం విచారకరమన్నారు. అదేవిధంగా వేసవిలో ప్రజలకు దాహార్తి తీర్చడంలో మిషన్ భగీరథ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఆపదలో ఉండి ఫోన్ చేస్తే కూడా లిఫ్టు చేయడం లేదని సభ్యులు ఆరోపిస్తే విద్యుత్‌శాఖ అధికారులకు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం మున్సిపాలిటీ పరిధిలోనే 70 స్తంభాలకు పైగా నేల వాలాయని, ఇంత వరకు వాటిని పునరుద్ధరించడంలో నిర్లక్ష్యం చూపవద్దని త్వరితగతిన వాటిని పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీఓ ధన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతాం

తొర్రూరు: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఇన్‌చార్జ్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని పలు వార్డులను చైర్మన్, కమిషనర్‌లు పరిశీలించారు. రూ.71కోట్లతో పట్టణంలో పలు రకాల అభివృద్ధి పనులను చేపట్టనున్నామని, ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, ఏఈ రంజిత్, వార్డు ఆఫీసర్ కనకరాజు, స్థానికులు నల్ల పు రాజు తదితరులు పాల్గొన్నారు

మేడేను జయప్రదం చేయండి

కేసముద్రం: మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో పరిశ్రమల్లో మేడే విజయవంతం చేయాలంటూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో లావుడ్యా వెంకన్న, రాజు, చందన్, జోగేందర్ పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలను కార్మికులు విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్క మురళీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉత్సవాల సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో జెండా గద్దెకు రంగులు వేసి, తోరణాలకు కట్టారు. కార్యక్రమంలో సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు పాపారావు, శ్రీశైలం, వెంకన్న, ఆంజనేయులు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించనున్న మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి మదార్ శనివారం పిలుపునిచ్చారు. నాయకులు లింగ్య, ఆదినారాయణ, పాష, కోటేష్, లింగయ్య పాల్గొన్నారు.



కేసముద్రం: ప్రచారం చేస్తున్న సంఘం నాయకులు

నెహ్రూసెంటర్: కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో సీపీఐ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, సాంబలక్ష్మీ, శ్రావణ్, శ్రావణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల నిరసన

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్ష శనివారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాల ప్రొబేషరీ కాలాన్ని సర్వీస్‌లో కలపాలని డిమాండ్ చేశారు. జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించే వరకు దీక్షను ఆపేది లేదన్నారు. దీక్షకు నాయకులు మద్దతు తెలిపారు.

\- సాక్షి నెట్‌వర్క్



బయ్యారంలో దీక్ష చేస్తున్న జేపీఎస్‌లు



గంగారంలో..



కొత్తగూడలో..



కేసముద్రంలో..



గార్లలో..



నెల్లికుదురులో..



దోర్నకల్‌లో..

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న అధ్యాపక బృందం

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా విద్యాబుద్ధులు అలవర్చుకొని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు మాట్లాడారు. అనంతరం యూనివర్సిటీ, రాష్ట్ర, జాతీయ స్థాయిలో బాస్కెట్ బాల్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు యుగేందర్, మమత, బొంద్యాలు, రత్నమాల, వెంకటేశ్వర్లు, రాజేందర్, మల్లేషం, వేణుగోపాల్, సుజిత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు



మరిపెడ రూరల్: వీరారంలో వేడుకల్లో చిన్నారులు..



కురవి: బలపాలలో..

మరిపెడ రూరల్: పిల్లలఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీడీపీఓ శిరీష సూచించారు. మండలం వీరారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో 'ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే' వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లు నిండిన పిల్లలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మునేష్, అజ్మీర నారాయణ, అంగన్‌వాడీ టీచర్లు కవిత, లక్ష్మీ, ఆయాలు పాల్గొన్నారు.

కురవి: మండలంలోని బలపాల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముండ్ల ప్రమీల, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు సీతమ్మ, ఝాన్సీ, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో 5 ఏళ్లు పూర్తయిన పిల్లలకు సీడీపీఓ డెబోరా, సర్పంచ్ బట్టు శ్రీనివాస్ పట్టాలను (ప్రోగ్రెస్ కార్డులు) శనివారం అందజేశారు. ఉపసర్పంచ్ నాగమణి, సూపర్‌వైజర్ దుర్గా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం సందర్శించిన ఎమ్మెల్యే

గూడూరు: పంటలు చేతికి వచ్చిన సమయంలో వరుణ దేవుడు రైతులపై కరుణ చూపకుండా అకాల వడగండ్ల వర్షాలకు కురిపిస్తూ నష్టం చేస్తున్నాడని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశాడు. మండల కేంద్రానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ కోసం వస్తున్న ఎమ్మెల్యే శనివారం గూడూరు శివారులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తడిసిన వరి ధాన్యాన్ని ఆరబోసి నేర్పుతుండగా చూసి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించాడు. అమ్మా నేనున్నానంటూ కాళ్లతో వరి ధాన్యాన్ని నేర్పాడు.

ప్రజాకర్షక పథకాలలో తెలంగాణ ముందు

తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రజాకర్షక పథకాలతో ముందు వరసలో ఉందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం 14 మందికి మంజూరైన రూ.4,10,000 విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బాధితులకు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రోజారాణి, తహసీల్దార్ అశోక్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటక్రిష్ణారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ బోడ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.



గూడూరు: తడిసిన ధాన్యం నేర్పుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఎమ్మెల్యే పరామర్శ..

కేసముద్రం: మండలంలోని కాట్రపల్లి, అర్పనపల్లి గ్రామాలకు చెందిన సంజీవయ్య, యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈమేరకు శనివారం బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పరామర్శించి, ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సమ్మె నోటీస్ అందజేత

దంతాలపల్లి: మండలం కారోబార్, పారిశుద్ధ్య కార్మికులు ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీఓ అప్సర్‌పాషాకు సమ్మెనోటీస్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కారోబార్ల, పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కారోబార్ సంఘం మండల అధ్యక్షుడు యాకన్న, సురేష్, లక్ష్మణ్, మాధవరావు, యాకనాదం, తదితరులు పాల్గొన్నారు.

'మన్ కీ బాత్'ను వీక్షించాలి

పెద్దవంగర: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ప్రోగ్రాంను వీక్షించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నేడు మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ ఉదయం 11గంటలకు ప్రసారం అవుతుందని తెలిపారు.

7న భరోసా సభ

నెల్లికుదురు: మే7న హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే బీఎస్పీ తెలంగాణ భరోసా సభలో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి పాల్గొంటుందని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్సంపెల్లి ఉపేందర్ కోరారు. శనివారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, నవీన్, తరుణ్, సన్నీ, మధు, యాకన్న, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నెహ్రూసెంటర్: తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ శనివారం తెలిపారు. అధ్యక్షుడిగా పులిగుజ్జు వెంకన్న, ఉపాధ్యక్షుడిగా పిట్టల లక్ష్మయ్య, పిట్టల కృష్ణ, ఈర్ల యాకన్న, కార్యదర్శులుగా నీలం రాము, పోల్ శంకర్, కోశాధికారిగా ఈర్ల కట్టయ్య, ప్రచార కార్యదర్శులుగా దొంతరబోయిన రాంచంద్రు, జనకం మల్లయ్య, గౌరవ అధ్యక్షుడిగా కోల సత్యం ఎన్నికయ్యారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కొత్తగూడ: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగేందర్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్యక్రమంలో రాంచంద్రు, రాజమల్లు, జీవన్, సాంబరాజు, మోహన్‌రావు, వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ యువ మోర్చా అధికార ప్రతినిధిగా నాగేంద్రబాబు



గార్ల: బీజేపీ అనుబంధ యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా గార్లకు చెందిన నేలం నాగేంద్రబాబును నియమిస్తూ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ శనివారం నియామక పత్రం అందజేశాడు.

18 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

మహబూబాబాద్ రూరల్: అక్రమంగా తరలిస్తున్న 18క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని మండలంలోని నక్కబండ స్టేజీ వద్ద పట్టుకున్నామని రూరల్ ఎస్సై బి.రాంచరణ్ శనివారం తెలిపారు. వాహనాల తనిఖీలో భాగంగా మండలంలోని కంబాలపల్లి గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ఓ వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేయగా అందులో బియ్యం కనిపించాయన్నారు. కాలసాని ఉప్పలరెడ్డి, బానోత్ రమేష్ అనే వ్యక్తులు ఓ అశోకా లేలాండ్ వాహనంలో కంబాలపల్లి గ్రామం నుంచి సికింద్రాబాద్ తండా గ్రామానికి పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. వాహనాన్ని అదుపులోకి తీసుకుని రూరల్ పోలీసు స్టేషన్ తరలించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తడిసిన ధాన్యం

దోర్నకల్: మండలంలోని గొల్లచర్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో శనివారం అకాల వర్షంతో వరి ధాన్యం తడిసింది. అకస్మాత్తుగా వర్షం రావడంతో టార్పాలిన్ షీట్లు కప్పేలోపే వరిధాన్యం తడిసింది.

మామిడి రైతులను ఆదుకోవాలి

కురవి: అకాల వర్షంతో నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కందికొండ గ్రామంలో నష్టపోయిన మామిడి తోటలను పరిశీలించారు.

రైల్వే అండర్ బ్రిడ్జి పరిశీలన

దోర్నకల్: స్థానిక సుభాష్‌వీధి, నెహ్రూస్ట్రీట్ మధ్య రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు కింద ఊట బెడుతూ నీరు బయటకు వచ్చి రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుండటంతో శనివారం తహసీల్దార్ స్వాతిబిందు, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, రైల్వే పీడబ్ల్యూ ద్రోణాచారి, వార్డు కౌన్సిలర్ బసిక అశోక్, మాజీ డీఆర్‌యూసీసీ సభ్యులు మైనుపాషా బ్రిడ్జిని పరిశీలించారు.

ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

తొర్రూరు: సామాజిక వేదికలను ఆధారం చేసుకుని ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామీణాభివృద్ధి కమిషన్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణగౌడ్, నాయకులు ముద్దసాని సురేష్, కేశవ్, మురళి, వినయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులను పరిరక్షించుకోవాలి



మరిపెడ: సమాజంలోని ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర అన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మరిపెడలో తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అంటరాని తనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై దూలం పవన్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ హతీరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

గూడూరు: పౌరహక్కులను రక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరిదని తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. మండలంలోని పొనుగోడులో శనివారం సర్పంచ్ నలమాస వెంకన్నగౌడ్ అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రోజారాణి, ఎస్సై దిలీప్ పాల్గొన్నారు.

13వ రోజుకు చేరుకున్న వీఓఏల దీక్ష



కొత్తగూడ: ఆకులు తిని నిరసన వ్యక్తం చేస్తున్న వీఓఏలు



నెహ్రూసెంటర్: దీక్షకు సంఘీభావం తెలుపుతున్న రాధ

సమ్మెలో భాగంగా వీఓఏలు 13వ రోజు శనివారం భిక్షాటన నిర్వహించి నిరసన తెలిపారు. పలువురు నాయకులు మద్దతు తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. వీఓఏలు సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు.

\- నెహ్రూసెంటర్/గార్ల/కొత్తగూడ/దంతాలపల్లి

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్:
9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్, (S.R) : 7997958185
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646